Andhra jyothi Dt 29/06/15

# మెట్రో కారిడార్లలో గాడ్ ఐలాండ్స్



- రోడ్లపై ప్రత్యేక ద్వీపాలను తలపిస్తున్న ప్రార్థనా మందిరాలు
- రోడ్ల విస్తరణ పనుల్లో ఆలయాలకు వెసులుబాటు

మెట్రో కారిడార్లలో దేవుళ్లకు ప్రత్యేకంగా ఐలాండ్‌లు నిర్మిస్తున్నారు. రోడ్డు విస్తరణలో కొన్ని ప్రార్థనా మందిరాల జోలికి వెళ్లకుండా పనులు పూర్తి చేస్తున్నారు. ఆయా ప్రాంతాల్లో రహదారులను విస్తరించారు.

సెంటర్‌స్ప్రెడ్‌లో





నల్లపోచమ్మ గుడి, ఈఎస్ఐ

మెట్రో

మరిన్ని చిత్రాలు www.andhrajyothy.comలో

మెట్రో రైలు కోసం ప్రభుత్వం సేకరించిన స్థలాల్లో దేవుళ్లకు ప్రత్యేక స్థానం కల్పించారు. మెట్రో కారిడార్లలో రోడ్డు విస్తరణలో కొన్ని ప్రార్థనా మందిరాల జోలికి వెళ్లకుండా పనులు పూర్తి చేసేశారు. రోడ్డుకు రెండు వైపులా రహదారులను విస్తరించారు. వాహనాల రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూశారు. మియాపూర్ -ఎల్‌బీనగర్ , జేబీఎస్ -ఫలక్‌నుమా , నాగోల్ - రాయదుర్గ్ వరకూ ఉన్న మూడు కారిడార్లలోనూ ఇదే విధంగా చేశారు. దీంతో ఆయా కారిడార్లలో ఈ ప్రార్థనా మందిరాలు ప్రత్యేక ద్వీపాల్లా కనిపిస్తున్నాయి .

-ఆంధ్రజ్యోతి, హైదరాబాద్ సిటీ



# గుడి గుడు గుంజం

- మెట్రో కారిడార్లలో దేవుళ్లు సేఫ్
- రోడ్ల విస్తరణ పనుల్లో వెసులుబాటు
- రోడ్లపై ప్రత్యేక ద్వీపాలను తలపిస్తున్న ప్రార్థనా మందిరాలు



సెవెన్ టెంపుల్స్, ఖైరతాబాద్



భూలక్ష్మమ్మ గుడి



మైసమ్మ గుడి



ముత్యాలమ్మ గుడి

## మియాపూర్ -ఎల్‌బీనగర్ (కారిడార్- 1)

- నిజాంపేట రోడ్డులో సన్నని రహదారి ఏర్పాటుకు మైసమ్మ ఆలయానికి ఐలాండ్ ఏర్పాటు
- నిజాంపేట జంక్షన్‌లోని ముత్యాలమ్మ ఆలయానికి ఐలాండ్ నిర్మాణం.
- కూకట్‌పల్లిలోని రహదారి విస్తరణలో భాగంగా ద్వాదశ జ్యోతిర్లింగ భువనేశ్వరి ఆలయ ముఖద్వారాన్ని వెనుక వైపునకు మార్పు చేశారు.
- ఐడీఎల్ దర్గా వద్ద కొంత భూమిని తీసుకుని దాని ముందున్న రహదారిని విస్తరించారు.
- మూసాపేటలోని నల్లపోచమ్మ ఆలయానికి ఐలాండ్ ఏర్పాటు
- ఎర్రగడ్డలోని రైతుబజార్ వద్ద ఎటువంటి తరలింపులు లేకుండా వంతెన నిర్మించారు.
- ఈఎస్ఐ ఆస్పత్రి ఎదురుగా ఉన్న క్యారేజీ వేను ఏవిధమైన తరలింపు లేకుండా విస్తరించడం జరిగింది. .
- ఈఎస్ఐ ఆస్పత్రి ఎదురుగా ఉన్న నల్లపోచమ్మ ఆలయానికి ఐలాండ్ నిర్మాణం.
- ఖైరతాబాద్ జంక్షన్‌లో ఉన్న ఏడు ఆలయాలకు ఐలాండ్ నిర్మాణం.
- ఖైరతాబాద్‌లోని జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఎదురుగా ఉన్న భూలక్ష్మమ్మ ఆలయానికి ఐలాండ్ ఏర్పాటు

## జేబీఎస్ - ఫలక్‌నుమా (కారిడార్- 2)

- ఆర్టీసీ క్రాస్ రోడ్‌లో చిన్న ఆలయానికి ఐలాండ్ ఏర్పాటు చేసి, బై పాస్ రోడ్డును నిర్మించడం.

## నాగోల్ - రాయదుర్గ్ (కారిడార్ - 3)

- ఉప్పల్‌లోని కంచాలమ్మ ఆలయం తరలింపు.
- హబ్సిగూడలోని జెన్‌ప్యాక్ ఎదురుగా ఉన్న ఆంజనేయ స్వామి ఆలయానికి ఐలాండ్ ఏర్పాటు.
- మెట్టుగూడలో రహదారికి మధ్యన ఉన్న క్రిస్టియన్ ఫాదర్ సమాధిని మరో ప్రాంతానికి తరలింపు.
- మెట్టుగూడలోని మెట్రో స్టేషన్ ఎదురుగా ఉన్న సెయింట్ ఆంటోనీస్ చర్చ్ వద్ద వంతెన నిర్మించడంతోపాటు, రైల్వే ఆస్తులకు ఎదురుగా ఉన్న రహదారిని పొడించడం జరిగింది.
- ఇస్కాన్ ఆలయం వెనుక వైపున గల ప్రాంతాలపై రెండేళ్ల తర్వాత ఆ సంస్థతో ఒప్పందం చేసుకోవడం.
- మారేడుపల్లిలో గల సెయింట్ ఆన్స్ పాఠశాల వద్ద రహదారి విస్తరణలో భాగంగా క్రైస్తవులకు సంబంధించిన విగ్రహాన్ని తరలించడానికి ఆ వర్గాన్ని ఒప్పించడం.



"మెట్రో రైలు కోసం ప్రతిపాదించిన మూడు కారిడార్లలోనూ రహదారులపై ఉన్న లేక పక్కన ఉన్న చాలా ప్రార్థనా మందిరాలను తరలించాం. ఇందుకు ఆయా కమిటీలు అంగీకరించాయి. ఇలా అంగీకరించిన వారికి మరో చోట ప్రభుత్వ ఖర్చుతో ప్రార్థనా మందిరాలను ఏర్పాటు చేసి ఇచ్చాం. కాకపోతే కొన్ని ప్రాంతాల్లో ఆయా కమిటీ సభ్యులు ఇచ్చిన సమాచారం మేరకు ఆయా వర్గాల మనోభావాలు దెబ్బతినకుండా మెట్రో కారిడర్లలోనే ఇలా మధ్యలోనే వీటిని వదిలిపెట్టి మిగిలిన రెండు వైపులా రహదారుల విస్తరణ లేదా మెట్రో కారిడార్ల నిర్మాణం చేపట్టాం."

-ఎన్‌వీఎస్‌రెడ్డి (హెచ్‌ఎంఆర్ ఎండీ )





భువనేశ్వరి గుడి



విజయ లక్ష్మి గుడి, ఈఎస్ఐ